విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 22, డిసెంబర్ 2022

ఇద్దరు మట్కా బీటర్లు అరెస్ట్

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో మట్కా రాస్తూ డబ్బులు వసూలు చేస్తున్న మట్కా బీటర్లను వన్ టౌన్ సిఐ రామసుబ్బయ్య అరెస్ట్ చేశారు.గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో గుంతకల్లు డి.ఎస్.పి నరసింగప్ప ఆధ్వర్యంలో పట్టణ సీఐ రామసుబ్బయ్య మట్కా బీటర్లను 70 వేల నగదు మట్కా చీటీలను పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ రామసుబ్బయ్య మాట్లాడుతూ పట్టణంలో మట్కా నిర్వహించే ఇద్దరు వ్యక్తులు ఇంద్ర నగర్ లో పార్కు వద్ద మట్కా రాస్తూ డబ్బులు వసూలు చేస్తుండగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 70 వేల రూపాయలు నగదు మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని మట్కా నిర్వహించే వడ్డే కొనకొండ్లకు చెందిన మురళి కృష్ణ గుంత బావి స్ట్రీట్ కు చెందిన చాంద్ బాషా లను రిమాండ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర-రాయదుర్గం: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అన్నిటిని ప్రైవేటీకరణను.

నిలిపివేయాలని రాయదుర్గం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే విమాన, నౌకయాన, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, విశాఖ ఉక్కు కర్మాగారం ఈ విధంగా అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను అప్పనంగా పెట్టడం విడ్డూరమన్నారు. వీటి గురించి కేంద్ర మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదని విమర్శించారు. కోట్లాదిమంది నీరు పేదలు ప్రజలకు అందుతున్న రాయితీలు ప్రభుత్వ బిక్ష కాదన్నారు. శ్రమజీవులైన కార్మికులు కర్షకులు, ఉద్యోగులు ఇతర శ్రామికులు శ్రమతో చెమటోడ్చి సంపద రూపంలో దోచుకుంటున్నారని మండిపడ్డారు. సంస్థలను ప్రభుత్వం దేశ సంపదను బడా బాబులకు కట్టబెట్టడానికి కార్పొరేట్ సామ్రాజ్యవాద శక్తులకు కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్న విషయం అందరికీ విషయం తెలుసు అని, మొండి బకాయిల పేరుతో లక్ష ల కోట్ల రూపాయల రుణాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ద్రవ్యకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వం ఆదాయాన్ని కార్పొరేట్లకు సామ్రాజ్యవాదులకు అప్పగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తాలూకా సహాయ కార్యదర్శి గురుస్వామి, కనేకల్ మండల కార్యదర్శి గౌస్ పీర్, గుమ్మగట్ట కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కార్యదర్శి నరసింహులు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపికలు

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఉదయం జిల్లా

స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపికలను నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని క్రీడాకారులందరు జిల్లా స్థాయి ఎంపికలకు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి 250 మంది బాలురు, బాలికలు ఈ పోటీలకు హాజరయ్యారు. అండర్-14 సాఫ్ట్ బాల్ గేమ్, ్ర అండర్-14 బేస్బాల్ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిత్య వహిస్తారని ప్రధానోపాధ్యాయురాలు సుధామణి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. అనంతరం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి 18 మంది బాలురు, 18 మంది బాలికలు కలిపి మొత్తం 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, తహసిల్దార్ బాబు, సాఫ్ట్బాల్ రాష్ట్ర సీఈఓ వెంకటేశ్, సత్యసాయి జిల్లా ఎసిఎఫ్ సెక్రెకటరి ఆంజన్న, ప్రధానోపాధ్యాయులు గిరి, కృష్ణమోహన్రెడ్డి, రవి, విద్యాకమిటి చైర్మన్ చెన్నక్రిష్ణ, ఫిజికల్ డైరెక్టర్ శివకుమార్తో పాటు జిల్లా వ్యాప్తంగా 70 మంది వ్యాయమా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-రాప్తాడు: మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు

సందర్భంగా బుధవారం రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎస్కేయూలో కేక్ కట్ చేసిన అనంతరం వీసీ రామకృష్ణారెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో జనాల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోనున్నారని కొనియాడారు. అనంతరం రాప్తాడు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్యాబ్ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, ఎంపీడీఓ సాల్మన్, కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, మరూరు ఆది, కేజీబీవీ ఎస్ఓ ముత్యాలమ్మ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధనలో సహకారం కోసం టీచ్ టూల్ శిక్షణ

విశాలాంధ్ర-ఉరవకొండ: బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించడానికి టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉరవకొండ మండల విద్యాశాఖ అధికారి ఎం ఈశ్వరప్ప, మాస్టర్ ట్రైనర్లు డి.బాబ్జి నాయక్ మరియు పిఎస్పీ నాయుడు తెలిపారు. ఉరవకొండ ఎం ఆర్ సి భవన్ లో ఈనెల 12 నుంచి 21 వరకు బోధన సాధనాల ఆధారంగా తరగతి గది పరిశీలన అనే అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు దేశాలలో తరగతి గదులలో బోధన కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశోధన చేసి బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే 7వేలు మంది ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. త బొమ్మనహాలు, డి హీరేహాళ్, కనేకలు, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల లో ఎంపిక చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఎంఆర్పి లు పాల్గొన్నారు.

మనకు ఇదేం ఖర్మ

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో చెర్లోపల్లి గ్రామంలో బుధవారం ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని మండల టీడీపీ కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి రామరాజు, ప్రధాన కార్యదర్శి అదిశేషు, కార్యక్రమం నిర్వహించి వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు అభివృద్ధి గురించి ఈ ప్రభుత్వం నవరత్నలు అని చెప్పి నవ మోసాలు చేస్తున్నారని ప్రజలకు తెలియజేశారు. రాబోయే ఎన్నికలు మనమంతా కలిసికట్టుగా పోరాడి టిడిపి పార్టీని అధికారం వస్తే రాష్ట్రాలు గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలని తెలిపారు. కార్యక్రములో ఇమ్రాన్ ఖాన్, సీనియర్ నాయకులు రాజశేఖర్, ముచర్లపల్లి చిత్తప్ప, చెర్లోపల్లి ధనుంజయ,లింగప్ప, బాబు. కుమార్. రమేష్. రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహళ్: మండలం లోని శ్రీధరఘట్ట గ్రామంలో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. శ్రీ స్ఫూర్తి మండల సమైక్య ఆధ్వర్యంలో దివ్యాంగులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఆర్ డి టి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు. వికలాంగులకు ప్రభుత్వం అన్ని సదవకాశాలు కల్పిస్తుందని, అంగవైకల్యంతో బాధపడుతున్నామని, బాధ లేకుండా మంచి అవకాశాలతో విద్యను అభ్యసించుకోవాలని, ప్రభుత్వం కూడా అన్ని రకాలుగా సహకరిస్తుందని వారు అన్నారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొని వికలాంగులకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న ప్రభుత్వం దివ్యాంగులకు పెన్షన్ ఇచ్చి ఆదుకుంటుందని, చిన్న వయసులో దివ్యాంగులకు ఉచిత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, జెడ్పిటిసి నీలవేణి, సర్పంచ్ యోగేశ్వర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఆర్డిటి ఎటిఎం శ్రీనివాసరెడ్డి, ఏపీహెచ్వి అధ్యక్షురాలు ఉమాదేవి, దివ్యాంగులు నాగలక్ష్మి, అరుణ, జనార్ధన్, శ్రీరాములు, ఆర్డిటి సిబ్బంది ఈశ్వరప్ప, చలపతి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం

పట్టుబడ్డాయి. పట్టణానికి చెందిన సాయి బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్టు అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు గురువారం సమాచారంతో కసాపురం రోడ్డులో రెవెన్యూ అధికారులు 1 టన్ను బియ్యం పట్టుబడ్డాయని తహసీల్దార్ బి.రాము తెలిపారు. బియ్యాన్ని,ఆటోని సీజ్ చేస్తూ అక్రమ రవాణాదారులపై కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో విఆర్ ఓ లు, తదితరులు ఉన్నారు.

ఓరిజనల్ దస్తావేజులు పోయినవి

దిగవింటి దాసిరెడ్డి తండ్రి లేట్ నూరాయణప్ప బాలే పాళ్యం గ్రామం కనగానపల్లి మండలం శ్రీ సత్యసాయి జిల్లా 11-12-2022న నా కుమారుడు మోటార్ సైకిల్పై వెళుతుండగా మాతండ్రి గారు దిగవింటి నారాయణప్ప గారు .4-8-1965సం॥లో డాక్యుమెంట్ నంబరు 3647/1965గా విజయనగరం జిల్లా కందివలస గ్రామంలో సర్వే నంబరు 146/2 లో కొనుగోలు చేసిన ఓరిజనల్ డాక్యుమెంటు ఓరిజనల్ రైతువారి పాసుబుక్ జరిజనల్ పన్ను రసీదులు ఇతర పత్రాలు పోయినవి. ఇవి ఎవరికైన దొరికనచో పైన తెలిపిన అడ్రసుకు (కిందతెలుపుతున్న ఫోన్ నెంబరుకు. ఫోను చేసి ఇవ్వగలరు వెతికి యిచ్చిన వారి కి తగిన నగదు బహుమతి ఇవ్వబడును. సెల్: 9398287523, 9959121213

సీఎం జన్మదిన కానుక విద్యార్థిగా యువజన సంఘాల నాయకుల అరెస్టులా ?

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిరోజు కానుకగా విద్యార్థి యువజన సంఘాల నాయకులను అరెస్ట్ చేస్తారా అంటూ సీపీఐ అనుబంధం ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సై, కానిస్టేబుల్ వయో పరిమితిని పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు,విద్యార్థి యువజన సంఘాలు బుధవారం చేపట్టిన ఆందోళన కార్యక్రమాలను జిల్లా పోలీసులు వ్యూహాత్మకంగా అడ్డుకున్నారు.అర్ధరాత్రి నుండే ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ సహా ఆయా సంఘాల నాయకులను అరెస్ట్ చేసి సంబంధిత పోలీస్స్టేషన్లకు తరలించారు.దీంతో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి,కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య పోలీస్ స్టేషన్ కు వెళ్ళి విద్యార్థి యువజన విభాగం నాయకులను పరామర్శించారు. ఉద్యోగ నియామకాల కోసం తమదైన శైలిలో పోరాడుతున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, ఎస్సై, కానిస్టేబుల్ నియామకాల వయో పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అనుబంధం విద్యార్థి,యువజన సమాఖ్య నాయకులు ప్రజాస్వామ్య బద్దంగా చేపట్టిన శాంతియుత ర్యాలిని జరగనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 6511 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు అభ్యర్తుల వయో పరిమితిని 5 సంవత్సరాలు పొడిగించాలని,పరీక్షల గడువు 90 రోజులు పెంచాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని దుయ్యబట్టారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్ విడుదల చేసి వయోపరిమితిని 27 కు కుదించడం దారుణమని 32 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు.లక్షలాది మంది నిరుద్యోగల వయస్సు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆశలపై సీఎం జగన్ నీళ్లు చల్లాడని మండిపడ్డారు.ఇప్పటికైనా సీఎం జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి వయోపరిమితిని 5 సంవత్సరాలు పెంచడమే కాకుండా ప్రిలిమ్స్ పరీక్షను 90 రోజులకు పొడిగించాలని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ స్వామి,నగర కార్యదర్శి రమణయ్య,కార్యనిర్వాహక కార్యదర్శి ఉమా మహేష్,నాయకులు శ్రీనివాసులు ,లిఖిల్, చాంద్ బాషా తదితరులు. అరెస్టయిన వారిలో ఉన్నారు.

అర్ధరాత్రి అరెస్టు చేస్తారా: ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి.....

అనంతపురం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాల

వయోపరిమితిని ఐదుసంవత్సరాలు పెంచాలని సీపీఐ అనుబంధం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో బుధవారం ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో అర్ధరాత్రి 1.30 ని లకు ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి తోపాటు నగర కార్యదర్శి రమణయ్య, ఎఐవైఎఫ్ నగర అధ్యక్షుడు శ్రీనివాసులు ను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్లో నిర్బంధించారు. ఈ సందర్భంగా కుల్లాయ్ స్వామి మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం చేస్తున్న తప్పులను సరిదిద్దు కోవాలని, ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయో పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థి యువజన విభాగాల నాయకులు నిరసన కార్యక్రమాలు చేయకుండా అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం నియంత పాలనను తలపిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలకు కేవలం 27 సంవత్సరాలు మాత్రమే వయోపరిమితి ఉండాలని ప్రభుత్వం ప్రకటించడం దారుణమన్నారు. ప్రతి యేటా నూతన జాబ్ క్యాలెండర్ వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్న నిరుద్యోగుల ఆశలు సీఎం జగన్ రెడ్డి అడియాశలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల గడుస్తున్నా ప్రభుత్వ విభాగాల్లో ఏ ఒక్క ఉద్యోగం కూడా విడుదల చేయలేదని ఏకరువు పెట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాలు విడుదల చేసి నిరుద్యోగులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వయోపరిమితిని 27 నుండి 32 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తన పుట్టిన రోజైనా రాష్ట్ర వ్యాప్త నిరుద్యోగులకు తీపి కబురు అందించాలని హితవు పలికారు.తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాలు తమిళనాడు రాష్ట్రంలో రెండు సంవత్సరాలు వయోపరిమితి పెంచారని గుర్తు చేశారు.వేలాది మంది యువత వయసు పెరిగి ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో విసిగి వేసారి పోయారని అసహనం వ్యక్తం చేశారు.నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే వయోపరిమితిని ఐదు సంవత్సరాలు పెంచి, ప్రిలిమ్స్ పరీక్షను 90 రోజులపాటు వాయిదా వేయాలని వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అరెస్ట్ అయిన విద్యార్థి యువజన విభాగాల నాయకులను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి పరామర్శించారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని తెరన్నపల్లి గ్రామంలో బుధవారము పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే మొదటి ముఖ్యమంత్రి అని అన్నారు. అనంతరం అర్హులైన 19 మంది పేదలకు నివేష స్థలం పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముని వేలు ఎంపీడీవో రంగారావు ఈ ఓ ఆర్ డి జిలాన్ భాష వైసిపి నాయకులు ఆలూరు రామేశ్వర్ రెడ్డి ఆ గ్రామ వైసిపి నాయకులు కృష్ణ మోహన్ బాబు, టోపీ సాహెబ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గోరుముద్దు పరిశీలన

విశాలాంధ్ర-విడపనకల్లు: రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరుముద్దు పథకం సమర్థవంతంగా సాగుతుంది. మండల కేంద్రంలో హావళిగి గ్రామ ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పెట్టిన మధ్యాహ్న భోజనాన్ని భోజన సమయానికి ఏజెన్సీ నిర్వాహకులు నాగేష్ పాఠశాల విద్యార్థులకు పెడుతున్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మధురవాణి భోజనాన్ని పరిశీలించారు. ఎంత మంది పిల్లలకు ఎంత ఆహారం వండుతున్నారని ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించేందుకు జగనన్న గోరుముద్దు కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. నిర్వాహకులు ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులకు సక్రమంగా భోజనాన్ని అందించాలని సూచించారు. మెనూ సక్రమంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

రైతులకు సున్నా చుట్టి.. సున్నా వడ్డీకి మంగళం పాడారు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రైతులకు సున్నా వడ్డీతో రుణాలు ఇస్తామంటూ హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక సున్నా మాత్రమే పెట్టారని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. అనంతపురం రూరల్ మండలం కొడిమి పంచాయతీలో జరిగిన ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయి.. ఇప్పుడెలా ఉన్నాయి.. అర్హులందరికీ పథకాలు అందుతున్నాయా లేదా అన్న అంశాల గురించి ఆరా తీశారు. ప్రధానంగా మహిళలు, విద్యార్థులు తమ సమస్యలను సునీత దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు ఇళ్లు ఇస్తామని చెబుతూనే ఉన్నారు.. కానీ ఇప్పటి వరకు ఇచ్చిన పాపాన పోలేదంటూ వాపోయారు. అలాగే గత ప్రభుత్వంలో నిర్మించుకున్న ఇళ్లకు ఇప్పటి వరకు బిల్లులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నిరుద్యోగ సమస్య, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే.. ఈప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మాటలు తప్ప చేతలు కనిపించడం లేదన్నారు. మా ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాలు ఇస్తే.. ఆకాలనీలకు తోపుదుర్తి కాలనీ అంటూ వారి పేర్లు పెట్టుకుంటున్నారన్నారు. రాత్రికి రాత్రికే బోర్డులు మార్చేస్తున్నారని విమర్శించారు. మీరు ప్రజలకు అభివృద్ధి చేయకుండా ఇలా బోర్డులు మారిస్తే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. అలాగే రైతులకు ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ లాంటివి అందడం లేదని.. దీనిపై ప్రభుత్వం స్పందిస్తే బాగుంటుందన్నారు. గ్రామంలో ఇంటిపై లోన్ తీసుకొంటే ఇన్కమ్ టాక్స్ కడుతున్నారనే నెపంతో రేషన్ కార్డులు తొలగించారన్నారు. అలాగే రైతు భరోసా పేరుతో చేనేత పెన్షన్స్

తొలగించారని విమర్శించారు. పంటల భీమా జాబితాలో పేర్లు ఉన్నా భీమా ఇవ్వలేదన్నారు, తెదేపా హయాంలో కమ్మూరు పొట్టి చెరువు నుంచి కొడిమి కి నీళ్లు ఇచ్చామన్నారు. కొడిమి సమీపంలో 110 ఎకరాలలోని జగనన్న కాలనీ పునాదులకే పరిమితమైందన్నారు. 6వేల మంది ఇతరులకు పట్టాలు ఇస్తూ, గ్రామస్థులకు కేవలం 18 మందికి.. అదీకూడా వైసిపి వారికి మాత్రమే పట్టాలు ఇచ్చారన్నారు. కొడిమి గ్రామంలో సుమారు వంద మంది భూములు, ఇళ్లు లేని వారు ఉన్నారని.. వారు ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జగనన్న కాలనీకి తీసుకున్న భూములలో వైసిపి వాళ్ల భూములకు ఒక ఎకరాకు 28లక్షలు.. తెదేపా వాళ్లకు భూములకు 14 లక్షలు ఇస్తామన్నారన్నారు. బళ్లారి రోడ్ నుంచి గ్రామంలోకి వచ్చే రోడ్డులో బ్రిడ్జి గత వర్షాలకి తెగిపోతే సంగమేశ్వర కంకర మిషన్ గురప్పతో వేయించి ఎమ్మెల్యే వేయించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రతిపక్షాల పై విమర్శలు మాని.. అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నారా బ్రహ్మణి జన్మదినం సందర్భంగా తేదేపా నాయకులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు..

రుణాల వితరణలో ఆదర్శంగా అనంత

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: పారిశ్రామిక రుణాల మంజూరు విషయంలో రాష్ట్రంలో మరే జిల్లాలోనూ లేని విధంగా కేవలం నెల

రోజుల్లోనే జిల్లా బ్యాంకర్లు రూ.45 కోట్ల రుణాలను మంజూరు చేశారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. చెక్కు వితరణ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రుణాలు అంచనాలకు మించి ఇవ్వగలుగుతున్నప్పటికీ పారిశ్రామిక రుణాల విషయం ఇప్పటి వరకూ వెనకబడుతూ వస్తున్నామన్నారు. అయితే నెల రోజుల వ్యవధిలో లీడ్ బ్యాంకు, పరిశ్రమల శాఖ, డీఆర్డీఏ, చేనేత మరియు జౌళి శాఖ, మెప్మా మరియు ఇతర ప్రభుత్వ శాఖల సహకారంతో బ్యాంకర్లు పారిశ్రామిక వేత్తలను వెతుక్కుంటూ వెళ్లి లోన్లు ఇవ్వడం ఆశాజనక వాతావరణాన్ని సూచిస్తోందని, ఇదే స్ఫూర్తిని బ్యాంకర్లు కొనసాగిస్తారని ఆశిస్తున్నామన్నారు. ముఖ్యంగా స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా, పీఎంఈజీపే లోన్ల విషయంలో వంద శాతం లక్ష్యాలు చేరుకోవాలన్నారు. రుణాలు పొందిన లబ్ధిదారులు సైతం తమ తోటి వారికి బ్యాంకుల నుండి రుణాలు పొందడంపై అవగాహన కల్పించాలన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం జగనన్న బడుగు వికాసం పథకం కింద నగరంలో వాహన రుణాలు పొందిన 8 మందికి జిల్లా కలెక్టర్ వాహనాలు అందజేశారు.

పుట్టినరోజుకు రూ. కోట్లు ఖర్చు ....ఉద్యోగలకు మాత్రం జీతాలు లేవు

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి 50 వ జన్మదిన వేడుకలు ఘనంగా రూ.2 కోట్ల 60 లక్షల తో ఒకపక్క జరుపుకుంటున్నావు కానీ ఉద్యోగస్తులకు మాత్రం జీతాలు వేయని పరిస్థితి దాపురించిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్ ఎమ్మెల్సీ అభ్యర్థి బిటి నాయుడు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిటి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో టీచర్లకు మాత్రం జీతాలు వేశారని మిగతా ఉద్యోగస్తులు అందరికీ ఇంతవరకు జీతాలు ఇవ్వలేదని అన్నారు.ఎవరైనా జీతాలు కావాలని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడి బెదిరింపులు చేస్తూ లేదా సస్పెన్స్ లు చేయడం జరుగుతుందన్నారు.ఉదాహరణకు మాస్కులు లేవని అడిగిన డాక్టర్ సుధాకర్ పై విషక్షిణీయంగా దాడి చేసి ఆయన వృత్తికి వైసీ ప్రభుత్వమే హత్య చేసిందని విమర్శించారు. అనంతపురం జిల్లాలో కానిస్టేబుల్ ప్రకాష్ జీతాలు ఇవ్వలేదని ప్రశ్నించినందుకు కానిస్టేబుల్ ని తొలగించారు.ఈ ప్రభుత్వంలో ఇదేమి కర్మ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి నాయకుడు పై వైసిపి కార్యకర్తలు దాడులు చేయడం దారణమన్నారు. ఇలా వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు జాబు క్యాలెండర్లు కూడా విడుదల చేయలేదన్నారు.వాలంటర్లను జాబ్ క్యాలెండర్ కింద పోల్చారని



తెలిపారు. ఇప్పటినుండి పండుగలు మొదలయ్యాయి క్రిస్మస్ ,సంక్రాంతి, రంజాన్ ఇలా పండుగలకు నిత్యవసర సరుకులు కొనాలంటే ఆకాశాన్ని అంటాయని నిత్యవసరుకులే కాకుండా ఆర్టీసీ చార్జీలు ,విద్యుత్ బిల్లులు, పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ఇలా అన్నిటిపై అధిక ధరలు పెంచి ప్రజలపై పెనుబారాన్ని వేస్తున్నారని రాష్ట్ర పిలుపుమేరకు ఇదేమి కర్మ అని ఇంటింటికి వెళ్లి కార్యక్రమాలు చేస్తుంటే టిడిపి నాయకుడి ఇంటిని నిప్పు పెట్టి కాల్చేశారని ఇది దారుణంగా వైసిపి ప్రభుత్వం మారిందన్నారు.జగన్ బటన్ నొక్కితే చాలు జగనన్న ఇల్లులు పేదవారికి కానుకగా ఇస్తున్నామని అన్నాడు.అయితే అది గ్రాఫిక్స్ అవుతార్ సినిమాగా మారిందన్నారు. ఉద్యోగులు,నిరుద్యోగులు, యువత అన్ని వర్గాల వారు రైతులు ఇలా అందరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి హత్య రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీలు ప్రతాప్ నాయుడు రాయల రామయ్య టిడిపి సీనియర్ నాయకులు కేశప్ప, తలారి మస్తానప్ప, జింకల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పల్లె రఘునాథ్ రెడ్డిపై విమర్శలు మానుకోవాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం : పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలను

మానుకోవాలని టిడిపి నాయకుడు సుబ్రహ్మణ్యం కు మండల కన్వీనర్ మల్ రెడ్డి , టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీనారా యణ స్వామి దేవాలయంలో ఏర్పాటుచే సిన పాత్రికేయుల సమావేశంలో మా ట్లాడుతూ సుబ్రహ్మణ్యం విలేకరుల సమావేశంలో చేసిన ఆరోపణలు నిరాధారణమని తెలియజేశారు. పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ అభివృద్ధికి పార్టీ గెలుపుకు ఎనలేని కృషి చేస్తున్నారని, అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడు కాంట్రాక్ట్ వర్కులు చేయలేదని, కార్యకర్తలకు అండదండగా ఉంటూ కష్టాల్లో ఉన్న ఆర్థిక సాయం చేస్తున్నారని చేశారు. మీరు చేస్తున్న ఆరోపణలన్నీ నిరాదారునమని పార్టీ గెలుపుకు పల్లె కృషి చేస్తున్నారు తప్ప ప్రతిపక్షాలను పెంచి పోషించాల్సిన అవసరం ఏనాటికి లేదని తెలియజేశారు. పల్లెను విమర్శించే ముందు గతాన్ని గుర్తుకు చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని తెలియజేశారు. పల్లెను విమర్శించే స్థాయి అర్హత లేదని ఇప్పటికైనా పల్లెపై చేస్తున్న నిరాదర ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. టిడిపి నాయకులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతుండగా అక్కడ చేరుకున్న పేదరాసు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తాను పల్లెకు వ్యతిరేకమని పార్టీ అధిష్టానానికి పార్టీకి వ్యతిరేకం కాదని తాను కూడా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని తెలియజేశారు.నాయకులు సయ్యద్ భాష, మీసాల మురళి, కేశవ నాయుడు, సామకోటి ఈశ్వరయ్య, శ్రీరాములు ,జయరాం , కేశప్ప పాల్గొన్నారు.

మంత్రి అంబటిని బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన

పాత్రికేయ సమావేశంలో టిడిపి వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట మాట్లాడుతూ చేతికి అంది వచ్చిన కుమారుడిని కోల్పోయి ఆ కుటుంబం పుట్టెడు శోకంలో కొట్టుమిట్టాడుతోంది. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా కుమారుడు మృతి చెందడంతో ఆ కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షలు మంజూరు చేసింది. బాధితులకు చెల్లించాల్సిన మొత్తంలో సగం నాకు ఇవ్వాలని, మంత్రి అంబటి రాంబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ భర్త సాంబశివరావు డిమాండ్ చేశారు. తాను సంతకం చేస్తేనే మీకు 5 లక్షల రూపాయలు మంజూరు అయిందని, మొత్తంలో సగం అంటే రెండున్నర లక్షలు ఇవ్వాల్సిందేనని, మంత్రి చెప్పడం శవాలపై పేలాలు ఏరుకునే రకం వైకాపా నాయకులదని, అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకు ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆ కుటుంబానికి అండగా ఉండాల్సింది పోయి వారికి వచ్చిన పరిహారంలో సగం ఇవ్వమని డిమాండ్ చేయడం చాలా దుర్మార్గమని పేర్కొన్నారు. ఇంతటి నీచానికి ఒడిగట్టిన మంత్రి అంబటి రాంబాబును మంత్రివర్గం నుంచి తక్షణమే భర్తరఫ్ చేయాలని వడ్డే వెంకట్ డిమాండ్ చేశారు. ఇలాంటి అవినీతిపరులను పెంచి పోషిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని తెలిపారు. వైకాపా నాయకుల వైఖరికి సమాజం సిగ్గుతో తలదించుకొంటోందని విమర్శించారు. బాధిత వడ్డెర కుటుంబానికి న్యాయం జరిగే వరకూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వడ్డెర సంఘాలతో కలిపి ఆందోళన నిర్వహిస్తామని వడ్డే వెంకట్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ కన్వీనర్ సూరి, గోపి, నాగరాజు, మోహన్, అశ్వర్థ, బాబయ్య, లక్ష్మన్న, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల పరిధిలోని కొండగట్టుపల్లి పంచాయితీ

మద్దన్నగారిపల్లి గ్రామంలో బుధవారం ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామం లో వీధి వీధి తిరుగుతూ ప్రతి కుటుంబానికి రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పాలన విధానాలను గుర్తుచేస్తూ మన రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ప్రజలతో మమేకమై రాష్ట్రంలో వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. గ్రామంలోని ప్రజలు వారు పడుతున్నటువంటి ఇబ్బందులను నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ వారి దృష్టికి తీసుకెళ్లారు.వారు మాట్లాడుతూ రాబోయే రోజు చాలా మంచి ఉంటాయని,మనరాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు వస్తారని,మంచి పరిపాలన అందిస్తారని,ప్రజల అభివృద్ధి దయంగా పనిచేస్తారని,ప్రజలకు భరోసా ఇచ్చారు.కనుక తప్పకుండా ప్రజలందరూ మంచి అభివృద్ధిని అందించే నాయకున్ని ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. ముదిగుబ్బ మండలం కన్వీనర్ కనదం ప్రభాకర్,పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్,గ్రామలఅధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రైతులందరికీ భూ నష్టపరిహారం అందిస్తాం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల కోసం సేకరిస్తున్న రైతుల భూములకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించడం జరుగుతుందని తాహసిల్దార్ రంగనాయకులు తెలిపారు.బుధవారం మండలంలోని గౌనివారిపల్లి మరియు కొండాపురం రెవెన్యూ పొలం నందు గ్రీన్ ఫీల్డ్ ఎక్ప్రెస్ హైవే కి వెళ్తున్న పొలాల కి సంబందించిన పట్టాదార్ రైతులతో తహసీల్దార్ వారి ఆధ్వర్యంలో, గౌనివారిపల్లి మరియు కొండాపురం సర్పంచ్లు ఉప సర్పంచ్, ఎంపీటీసీ మరియు రెవిన్యూ సిబ్బంది తో గ్రామం నందు గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ నందు బూసేకరణ రేటు మరియు ఇతర విషయాలను చర్చించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలంలోని పెద్ద చెరువు కట్ట

సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న సిమెంట్ లారీని వెనుక నుండి ఇన్నోవా కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. మరో 6 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల మేరకు పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి నుండి బయలుదేరిన వీరు అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలోని కొడవండ్లపల్లి గ్రామంలో ఒక వివాహ నిశ్చితార్థానికి వెళ్తున్న నేపథ్యంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న సిమెంట్ లారీని వెనక నుండి ఇన్నోవా కారు బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఇందులో ఇద్దరు మృతి చెందగా ఒకరు సత్యనా రాయణ(55), మరొకరు నంజుండప్ప(70) మృతి చెందారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు. ప్రమాదంలో మొత్తం ఆరు మందికి తీవ్ర గాయాలు కాగా ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని బెంగ ళూరుకి మెరుగైన వైద్యం కోసం తరలించారు.ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. బాధితుల ను పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి బాధ్యతలను పరామర్శించి ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు. అలాగే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీకే పార్థసారథి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వారిని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర- గోరంట్ల: గోరంట్ల మండలంలోని కాగానిపల్లి గ్రామ శివార్ల నందు కాగానిపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు మంగా పత్తా (పేకాట) ఆడుతూ ఉండగా గోరంట్ల ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు మరియు సిబ్బందితో వారిని పట్టుకొని వారి వద్ద నుండి 4,400/-లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు విలేకరులకు తెలిపారు.

వారపు సంతను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పట్టణంలో కర్ణాటక నాకేపల్లి రహదారిలో ప్రతి శనివారం నిర్వహించే వారపు సంతను అనువైన చోట ఏర్పాటు చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డికి టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ, సంత రోడ్డు కు ఇరువైపులా నిర్వహిస్తున్నడంతో వ్యాపారులకు, వినియోగదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. కదిరి, బుక్కపట్నం కు వెళ్లే బస్సులు ఇతర రహదారులు ఈ రహదారి పై వెళుతుంటాయన్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజల సౌకర్యం ఈ వారపు సంతను మరొక ప్రదేశంలో ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ సమావేశంలో పార్లమెంటు రైతు సంఘం ప్రతినిధి అమ్మినేని కేశవ నాయుడు,ఆరవ వార్డు ఇంచార్జ్ బేకరీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు భారీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర - అగళి : నియోజకవర్గ వక్కలిగా సంఘం నాయకులు హలుకూరు కాంతరాజు జన్మదిన వేడుకలను ఈనెల 25 న జరపడానికి అయన అభిమానులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలకేంద్రాల్లో వందల సంఖ్యలో భారీగా హోల్డింగులు(ఫ్లెక్సీ లు)ఏర్పాటు చేశారు. మండలం లోని వైకాపా నాయకులు దొక్కలపల్లి నటరాజ్, రమేష్, నందరాజనపల్లి పవన్ కుమార్, భోజరాజులు జన్మదిన వేడుకలు ఏర్పాట్లు పట్ల ప్రత్యేక కృషి చేస్తున్నారు. కాంతరాజు స్వగ్రామం అమరాపురం మండలం హలకూరు కాగ ఆగ్రామంలో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పవన్ కుమార్ తెలియజేశారు. కాంతరాజు కు ఐదు మండలాల్లో కూడా అభిమానులు ఎక్కువగా ఉండటంతో ప్రతి గ్రామంలోను ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని మడకశిర పట్టణం సమీపంలోని నిర్మాణం లో వున్నా వక్కలిగా సముదాయ భవనానికి 10 లక్షలు చెక్కు ను అందజేయనున్నట్లు అభిమానులు తెలిపారు.

ట్యాబ్ లు విద్యార్థులకు ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర-పుట్టపర్తి : భవిష్యత్తులో ట్యాబ్ లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తెలిపారు. బుధవారం పుట్టపర్తి మండలంలోని పెడపల్లిజిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రధానంగా కావలసినది విద్యా, మౌళిక సదుపాయాలని, నేడు పథకం ద్వారా కార్పొరేట్ విద్యను అందించే దిశగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకొక్క విద్యార్థికి రూ.15,500 రూపాయలు విలువగల టాబ్ లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ ట్యాబ్ లు వినియోగించుకొని చదువు మెరుగు పరిచే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులంతా పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని హితవుపలికారు. జిల్లాలో ఉన్న అన్ని మండలాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఉచితంగా ట్యాబ్ లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులు పాటు ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు అన్ని నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలలో ఇందులో 94 మంది 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్

రెడ్డి సంకల్పంతో ఉన్నారని చెప్పారు. బైజుస్ సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు మంచి పాఠ్యాంశాలను డిజిటల్ విధానంలో బోధించుటకు ప్రభుత్వం ఒప్పందం చేస్తుకుందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ఉన్నారని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత సంకల్పానికి విద్యార్థులు అందరూ చేతులు కలపాలని, కృషితో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ ని కట్ చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ నరసారెడ్డి, పుడా చైర్ పర్సన్ లక్ష్మీ నరసమ్మ,ఎంపీపీ రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అడ్వైజరీ కమిటీ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, డీఈవో మీనాక్షి, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.కార్యకర్తలు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వ్యాసరచన వకృతపు పోటీలను బుధవారం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా ఇందులో రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయ్యారని, సమన్వయకర్త ప్రధాన ఉపాధ్యాయుడు చెన్న కృష్ణారెడ్డి తెలిపారు. ఈనెల 20వ తేదీ మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కాగా వారికి ఈరోజు వ్యాసరచన వకృతపు పోటీలకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో 8 పాఠశాలల నుండి వ్యాచారొచ్చిన పోటీలకు 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనరన్నారు. ఇందుకు న్యాయ నిర్ణేతగా ఉపాధ్యాయులు మాధవి, పెద్దన్న, ఫిరోజ్, మహమ్మద్, జిలాన్ భాష లో వ్యవహరించారు. ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులకు ఎంపిక చేశారు. వ్యాచారచన తెలుగులో ప్రథమ బహుమతి లక్ష్మి, వసంత, కొడిగిని హల్లి రెండవ బహుమతి నరసింహనాయుడు కొడుకిని హల్లి ,మూడవ రుచిత కొత్తచెరువు, వ్యాసరచన ఇంగ్లీషు మొదటి

బహుమతి యశ్వంత్ కుమార్ రెడ్డి కొత్తచెరువు, రెండవ బహుమతి యోగామృత రద్దం రిజ్వానా చనరాశి పల్లి, ఉర్దూ మొదటి షేకు సాజియా గోరంట్ల, రెండవ షేక్ పాజియా గోరంట్ల, మూడవది కులం గోరంట్ల, వక్రతమ పోటీలు తెలుగు ప్రథమ మంజునాథ్ రెండవది జయశ్రీ, మూడవది లక్ష్మి, వసంత, ఇంగ్లీష్ మొదటి బహుమతి యశ్వంత్ కుమార్ రెడ్డి , రెండవది ముస్కుల్, మూడవది అఖిల్, ఉర్దూ మొదటి ఉమే కులం, రెండవది షేక్ సాజియా, మూడవది షేక్ ఫాతియా ఇందులో మొదటి స్థానం సాధించిన వారు ఈనెల 24వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనములు బహిరంగ వేలం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ఎక్సైంజ్ నేరంలో పట్టుబడిన మోటార్ వాహనములు, కారులను 22వ తేదీ అనగా గురువారం ఉదయం 11 గంటలకు ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ పెనుగొండ వారి ఆధ్వర్యంలో ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ నందు బహిరంగ వేళము వేయబడునని ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్ తెలపారు. ఎస్సై హేమంత్ కుమార్ మాట్లాడుతూ వేలంలో పాల్గొన్నదలచిన వారు 2,000 రూపాయలు దరవస్తు రుసుము చెల్లించి పాల్గొనవచ్చునని ఈ సందర్భంగా ఎస్సై హేమంత్ కుమార్ తెలిపారు.

రేపటి నుంచి గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని మాధుడీ పంచాయతీపరిధిలోని శుక్రవారం నుంచి రెండు రోజులపాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. మడకశిర శాసన సభ్యులు తిప్పేస్వామి హాజరవుతారన్నారు.ఈనెల 23 న మాధుడీ బిసి కాలోని,ఎస్ సి కాలోని,24 న మాధుడీ గొల్లహట్టి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి గత మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు పరిచిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల నుంచి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి జరుగుతుందన్నారు.మండల నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ,ఎంపీటీసీలు,సర్పంచులు,వార్డ్మెంబర్లు,గ్రామ సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు,మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

నకిలీ ఎరువులు విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం కేంద్రంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి శ్రీనివాసులు, మాబు, విజయ్ మాట్లాడుతూ మాండూస్ తుఫాను వలన నకిలీ విత్తనాల తెగుళ్ల వలన నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, నకిలీ విత్తన కంపెనీల పైన కేసులు నమోదు చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని, రబీ పంటకు 100% సబ్సిడీతో విత్తనాలు ఇవ్వాలని, గత సంవత్సరం పంటల బీమా అందని రైతులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసిల్దార్ కార్యాలయం నందు సిబ్బంది కి వినతిపత్రం సమర్పించారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నల్లవాడ: మండల పరిధిలోని నల్ల శింగయ్య గారి పల్లి గ్రామంలో బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నివాసంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత కుమార్, డీఎంఅండ్ ఎచ్ఓం ఎస్ వి కృష్ణారెడ్డి, అమిరిక చెన్నారెడ్డి, డిసి హెచ్ ఎస్ తిప్పేంద్ర, ప్రముఖులు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే నివాసంలో ఏవి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా వారి చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే సతీమణి అపర్ణ చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వవలన ప్రారంభించారు. ప్రజల ఆరోగ్యం కాపాడాలంటే నెపంతో మూడు రోజులపాటు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే, సతీమణి తో పాటు పాలకులు, అధికారులు,నాయకులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలోవైసీపీ నాయకులు,పోలీసు సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ లో

సోమందేపల్లి లో

పెనుకొండ లో

హిందూపురం లో

పెనుకొండ లో

కొత్తచెరువు లో

పెనుకొండ లో

రొళ్ల లో

గోరంట్ల లో

అగళి లో

లేపాక్షి లో

చిలమత్తూరు లో

నల్లచెరువు లో

కదిరి లో

అమడగూరు లో

చెన్నేకొత్తపల్లి లో